# పంచాయతీల ద్వారా స్వచ్ఛమైన పరిపాలన

★ రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**రంపచోడవరం/ గంగవరం, పెన్ పవర్ ,డిసెంబర్ 4 :**రాష్ట్రంలో పంచాయతీల పరిధిలో ప్రజలకు సత్వరమైన వివిధ రకాలైన సేవలు అందించే విధంగా డివిజన్ స్థాయిలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ వర్చువల్ ప్రోగ్రాం ద్వారా తెలిపారు. గురువారం రంపచోడవరం లో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయం వర్చువల్ ప్రోగ్రాం ద్వారా ప్రారంభోత్సవానికి ఐటీడీఏ ఏపీవో జనరల్ డివిస్వి రమణ, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కే.కోటేశ్వరరావు, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని యం. సావిత్రి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయితీ, రూరల్ డెవలప్మెంట్ కార్యాలయాలు ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే విధంగా రాష్ట్రంలో 77 డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి పంచాయతీలో త్రాగునీరు, పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైనేజీ తదితర కార్యక్రమాలు ఎప్పటికప్పుడు పరిరక్షించే విధంగా ఈ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయం, ఉపాధి హామీ పథక ఎపీడీ కార్యాలయం మొత్తం మూడు కార్యాలయాలు ఉంటాయని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో రాష్ట్ర మొత్తం మీద సుమారు పదివేల మందికి వివిధ కేడర్ల వారికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా గ్రామాలలో ఉపాధి కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి చేయుటకు ఈ కార్యాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అదేవిధంగా జాబ్ కార్డ్ ఉన్న ప్రతి వారికి ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె. కోటేశ్వరరావు నూతన కార్యాలయ భవనం లో వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని పట్టుకొని వేదమంత్రాలతో భవనం లోపలికి ప్రవేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ప్రసాద్,లక్ష్మణ్, కుమార్,సాల్మన్ రాజ్, కిషోర్, డిప్యూటీ ఎంపీడీవో వై. రాజు, ఉపాధి హామీ పథకం ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, అదేవిధంగా పంచాయతీ సచివాలయాలకు సంబంధించిన కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిపార్టీ మండలప్రధాన కార్యదర్శిగా పాయం

★ టిడిపిపార్టీ మండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,



**వి.ఆర్.పురం పెన్.పవర్ .డిసెంబర్.4:**తెలుగుదేశంపార్టీ అధిష్టానంఆదేశాల మేరకు రంపచోడవరంనియోజకవర్గం ఎమ్మెల్యేమిర్యాల శిరీషదేవి,ఆదేశానుసారం వి.ఆర్.పురంతెలుగుదేశంపార్టీమండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్, గురువారం తెలుగుదేశంపార్టీ మండలప్రధానకార్య దర్శిగాపాయం రామారావును నియమించినట్లు ఒకప్రకటనలో మీడియా కుతెలిపారు.ఈ సందర్భంగా బొర్రానరేష్,కుమార్,మాట్లాడుతూ మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలుఅందరూ కలసికట్టుగాఉండి పార్టీ బలోపేతానికికృషిచేయాలని, కోరారు.తెలుగుదేశం పార్టీఅధిష్టానంటిడిపిపార్టీలోకష్ట పడిపనిచేసే కార్యకర్తలనుగుర్తింస్తుదని,పేర్కొన్నారు.

## పర్యాటక రంగం వేగవంతమైన పురోగతి -ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 4:**ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగం 2024లో గణనీయమైన వృద్ధి సాధించినట్లు రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ ఇచ్చిన సమాధానంలో వెల్లడించారు.దేశీయ పర్యాటకుల సందర్శనలు 2020లో 7.08 కోట్ల నుంచి 2024లో 29.02 కోట్లకు పెరిగాయని, విదేశీ పర్యాటకుల సంఖ్య కూడా కోవిడ్ అనంతరం పునరుద్ధరించుకుని 2020లో 67,591 నుంచి 2024లో 2.62 లక్షలకు పెరిగిందని తెలిపారు. ఈ వృద్ధికి దేఖో అప్నా దేశ్ కార్యక్రమం, ఉత్సవ్ పోర్టల్ ద్వారా సాంప్రదాయ కళలు, సంగీతం, వంటకాలు, వస్త్రకళల ప్రాచుర్యం, అలాగే రాష్ట్ర కూటమి ప్రభుత్వ ప్రోత్సాహం కారణమని మంత్రి పేర్కొన్నారు.యూత్ హాస్టల్స్ అంశంపై ఎంపీ అడిగిన మరో ప్రశ్నకు స్పందించిన కేంద్ర యువజన వ్యవహారాలు %ఽ% క్రీడల మంత్రి డా. మాన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూప్రస్తుతం కడప, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం యూత్ హాస్టల్స్ మాత్రమే పనిచేస్తున్నాయని, విజయవాడ హాస్టల్ నిర్వీర్యంగా ఉందని చెప్పారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో కొత్త యూత్ హాస్టల్స్ నిర్మించలేదని స్పష్టం చేశారు. వసతుల విస్తరణ, ఆధునీకరణల విషయాల్లో హాస్టల్ మేనేజర్లు లేదా మేనేజ్‌మెంట్ కమిటీలు ప్రతిపాదనలు పంపినపుడే కేంద్రం పరిశీలిస్తుందని, గత ప్రభుత్వంలో అలాంటి ప్రతిపాదనలు ఏవీ రాలేదని మంత్రి తెలిపారు.

## ఘనంగా భారత నావికా దినోత్సవ వేడుకలు



**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 4:** స్థానిక రమణయ్యపేటలో శ్రీ సత్య దంత వైద్యశాల మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో భారత నావికా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారత నౌకాదళ అధికారి కర్రి రాజును ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ తెలిపారు ప్రతి సంవత్సరం డిసెంబర్ 4న భారత నావికా దినోత్సవం జరుపుకుంటారని, 1971 భారత్%–%పాక్ యుద్ధంలో భారత నావికాదళం తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) విమోచనలో కీలకపాత్ర పోషించిందని చెప్పారు.1971 డిసెంబర్ 4న భారత నేవీ పాకిస్తాన్ నౌకాదళ నౌకలను ధ్వంసం చేయడంతో పాటు కరాచీ నౌకాశ్రయంపై దాడి చేసి అణిచివేసిందని వివరించారు.భారత రక్షణకు, సముద్ర సరిహద్దుల రక్షణకు, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు నేవీ అందిస్తున్న సేవలు అపారమని అన్నారు. విపత్తు పరిస్థితుల్లో సహాయక చర్యలు, రక్షణ కార్యకలాపాలు,అంతర్జాతీయ శాంతిభద్రతలను కాపాడటంలో నేవీ పాత్ర అత్యంత ముఖ్యమైన దని డాక్టర్ అడ్డాల పేర్కొన్నారు.కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్,ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువ దంపతుల మృతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 4 :**రాజానగరం జాతీయ రహదారిపై గురువారం జరిగిన ఘోర ప్రమాదంలో నందరాడకు చెందిన దంపతులు లీలా ప్రసాద్ (23), సోనియా (20) మృతి చెందారు. బ్యాంకు పని నిమిత్తం స్కూటీపై రాజానగరం వచ్చి, వైఎస్ఆర్ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా.. రాజమహేంద్రవరం వైపు నుంచి అతివేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి వారిని ఢీకొట్టిందని వీరయ్య గౌడ్ తెలిపారు. డ్రైవర్ ను అదుపులో తీసుకున్నట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దీంతో వారి మూడు నెలల పసిపాప అనాథగా మిగిలిందని స్థానికులు ఆవేదన చెందారు.

## భూసార ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన



**రౌతులపూడి పెన్ పవర్ డిసెంబర్ 4:**రౌతులపూడి మండలం రౌతులపూడి మండలం ఏ మల్లవరం గ్రామ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులకు. రౌతులపూడి మండల వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వర్, ఆత్మ వారి సౌజన్యంతో గురువారం భూసార పరీక్షల ఆవశ్యకత మరియు ప్రాధాన్యత మట్టి నమూనాలు సహకరించే విధానం తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు మట్టిలో ఉన్న స్థూల మరియు సూక్ష్మ పోషకాలు గురించి , భూసార పరీక్ష పత్రం అంశాలపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఈశ్వర్ మాట్లాడుతూ నేలలోని కొంత మట్టిని సేకరించి రసాయన పద్ధతుల ద్వారా లేదా ఇతర విశ్లేషణ పద్ధతుల ద్వారా పరీక్షించటం వలన నేలలో మొక్కకు కావాలసిన పోషక పదార్థాలు ఏయే పాళ్ళలో ఉన్నాయో తెలుసుకోవచ్చుని విద్యార్థులకు తెలియజేశారు. నేలలో ఉన్న నత్రజని, భాస్వరం, పొటాషియం మొదలైన పోషక పదార్థాలను మొక్కలు సేకరించటం వలన భూసారం తగ్గుతూ ఉంటుంది, అందువలన పంటను వేసే ముందే మట్టి నమూనా పరీక్షించటం ద్వారా ఆ నేలలో తగ్గిన పోషకాలను తెలుసుకొని పంట వేసినప్పుడు తగ్గిన పోషక పదార్థాలను ఎరువుల రూపంలో అందిస్తే సరిపోతుంది వివరించారు.

రైతు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన ఏ నేలలో ఏ పంట వేస్తే బాగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకొని మంచి దిగుబడులు ఇచ్చే పంటను పండించడానికి అవకాశం ఏర్పడుతుంది తెలిపారు. వేసిన పంటకు నేలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనపుడు భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందించడమే కాక నేలకు అందించే పోషకాల ఖర్చును బాగా తగ్గించుకోవచ్చు, దీని ద్వారా పంటపై పెట్టే పెట్టుబడి తగటమే కాక మంచి దిగుబడుల వలన మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు . పంట పండించడానికి నేలకు సరిపడ పోషకాలను అందించటం వలన నేల వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను అరికట్టడమేకాక భవిష్యత్ తరాలకు పంట పండించడానికి అనుకూలమైన మంచి నేలను అందించగలుగుతాము వ్యవసాయ అధికారి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎల్ ఏవో ఎన్ విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ సాయి , సైన్స్ టీచర్ ఆర్ రాజ , బి టి ఎం ఎన్ బాబురావు , వ్యవ సాయ సహాయకులు సతీష్ , కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప ఆలయాల ఉత్సవాల నిర్వహణపై ద్వారక తిరుమల దేవస్థానం చిన్నచూపు ?



**ఏలూరు డిసెంబర్ 4 పెన్ పవర్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలోని ఉప ఆలయాల ఉత్సవాల నిర్వహణ పట్ల దేవస్థానం అధికారులు చిన్న చూపు చూస్తున్నారని భక్తుల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం పరిధిలోని స్థానిక ఉప ఆలయాలైన,చెరువు వీధిలోని వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయం అమ్మవార్లను గ్రామోత్సవ షష్టి ఉత్సవాలు గత నెల 23 నుండి 29 వరకు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారిని, అమ్మవార్ల గ్రామోత్సవాన్ని భక్తులకు తెలియపరచలేదని స్వామి వారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామోత్సవానికి నెమలి వాహనంపై తీసుకు వస్తున్న సమాచారాన్ని, ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను భక్తులకు ప్రకటన రూపంలో గానీ, టామ్ టామ్ వేసి గాని తెలియక పరచడం తెలియపరచక పోవడంతో స్వామి వారి భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొనలేకపోయామని వాపోతున్నారు.స్వామివారి భక్తులు అనుకున్నంతగా ఘనంగా ఉప ఆలయాల ఉత్సవాలతో పాటు, షష్టి ఉత్సవాలు నిర్వహించడం లేదని స్వామి వారి భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి ఉత్సవాల సందర్భంగా స్వామివారిని, అమ్మవార్లను నెమలి వాహనంపై గ్రామోత్సవానికి తీసుకు వస్తున్న సమయంలో గ్రామంలోని భక్తులు ఎవరికీ కూడా స్వామివారు గ్రామోత్సవానికి వస్తున్నారు.అన్న విషయం తెలియపరచలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్వామివారిని పురవీధులలో ఊరేగింపులో ఎటువంటి ఆధ్యాత్మిక భజనలు, కోలాటాలు, అలంకరణలు వివిధ దేవీ,దేవతల వేషధారణలు ఊరేగింపులో ఏర్పాటు చేయలేదని,స్వామి వారి భక్తుల నుండి ఆరోపణలు వ్యక్త మార్చి ఉన్నాయి. ఆదాయం తక్కువగా ఉన్న ఉప దేవాలయాలను నిర్వహణను,ఉత్సవాలను దేవస్థానం అధికారులు, కార్యనిర్వహణాధికారి, చిన్నచూపు చూస్తున్నారు అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిన్న చిన్న దేవాలయాల్లో కూడా కమిటీలు ఏర్పాటుచేసి, ఉత్సవాలను,ఊరేగింపు కార్యక్రమాలు ఎంతో వైభవంగా చేస్తున్నారని, సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు ఉపాలయాలను దేవస్థానం చిన్నచూపు చూపుతోందని సర్వత్రా భక్తుల నుండి వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దేవస్థానం అధికారులు,పాలకవర్గం ఉప ఆలయాల ఉత్సవాలను ముందస్తుగా భక్తులకు తెలియపరచి, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని స్వామివారి భక్తులు కోరుచున్నారు.

## భగవద్గీత పై శ్లోక పఠన పోటీలు మెంటర్ కళ్యాణి ప్రసాద్.



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 4.** భగవద్గీత మహత్తరమైన గ్రంథమని ప్రతి ఒక్కరు చదివి తమ జ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని ఇస్కాన్ భగవద్గీత పాఠశాల లెర్న్ గీత లివ్ గీత మెంటర్ వెలగా కళ్యాణి ప్రసాద్ అన్నారు. పూజ్య గురువు డాక్టర్ శ్రీ లక్ష్మీధర్ బెహ్రా డైరెక్టర్ ఆదేశానుసారం మెట్ట ప్రాంతంలో ఆధ్యాత్మిక గ్రంథమైన భగవద్గీత పై శ్లోక పఠన,క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 7వ తేదీన గోపాలపురం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగే ఈ పోటీలకు ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు హాజరవాలని కోరారు. భగవద్గీత సారాంశమైన 12 పేజీలపై పోటీ ఉంటుందని, ఏడవ అధ్యాయం జ్ఞాన విజ్ఞాన యోగంలోని 30 శ్లోకములు కు సంబంధించి పోటీ నిర్వహించనున్నామన్నారు. పోటీల్లో వివిధ విభాగాలలో గెలుపొందిన వారికి 12 వేల రూపాయలు అందించనున్నామన్నారు. ఇప్పటికే గోపాలపురం, కొయ్యలగూడెం, కొవ్వూరు తదితర మండలాల్లోని విద్యాసంస్థల్లో విద్యార్థులకు పోటీలపై వివరించడం జరిగిందన్నారు. పోటీలకు వచ్చే విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు కళ్యాణీ ప్రసాద్ తెలిపారు.

## దత్తాత్రేయుని దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 4:**నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో కొలువై ఉన్న దత్త సాయి పంచవతార క్షేత్ర పీఠాన్ని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు గురువారం సందర్శించారు. దత్తాత్రేయుని జయంతిని పురస్కరించుకుని ఆ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జరిగే పూజ స్వామి వారి సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగస్వామి అయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు, భక్తులు ఉన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సేవలో జగదీశ్వరి విజయ్ దంపతులు.



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 4.** పోలవరం నియోజకవర్గం లోని గూటాల గ్రామంలోవేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఆంధ్రప్రదేశ్ ఎస్ టి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి విజయ్ నాయక్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఆటపాకుల వెంకటేశ్వరరావు, మొగలహరిబాబు తదితరులు జగదీశ్వరి దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవంతునిపై భయభక్తులు కలిగి ఉండాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతో ఉండడంవల్ల శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. దేవుని సేవలో ఉన్నవారు సకల ప్రాణులపై ప్రేమాభిమానాలు చూపిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, భక్తులు మంగిన వెంకటరమణ, పాదం ప్రసాద్, కొణతాల ప్రసాద్, కోడి శ్రీనివాస్, ఎడ్ల వినోద్, నల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

